# విజయవాడ ప్రాంతీయ వార్తలు

## 11వ శాసన సభ్యుడిగా బ్రహ్మానందరెడ్డి



నంద్యాల : ఇంత వరకు నంద్యాల నుంచి పది మంది శాసన సభ్యులుగా ఎన్నిక య్యారు. భూమా బ్రహ్మ నందరెడ్డి 11వ శాసన సభ్యుడిగా ఎన్నికై శాసన సభలో అడుగు పెట్టనున్నారు. 1952లో ఏర్పడిన నంద్యాల నియోజకవర్గం నుంచి మొదటిసారి మల్లు సుబ్బారెడ్డి గెలుపొందారు. ఆ తర్వాత 1962లోనూ ఆయనే గెలుపొందారు. 1955లో జి.రామిరెడ్డి, 1959లో జి.వెంకటరెడ్డి, 1967లో నబీసాహెబ్, 1972, 1978లో బొజ్జ వెంకటరెడ్డి, 1983లో ఎం.సంజీవరెడ్డి, 1985, 1994, 1999లలో ఎన్ఎండీ.ఫరూక్, 1989లో వి.రామనాథ్‌రెడ్డి శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. భూమా నాగిరెడ్డి పదో ఎమ్మెల్యేగా 2014వ ఎన్నిక కాగా ఆయన మరణంతో ఇప్పుడు జరిగిన ఉప ఎన్నికలతో భూమా బ్రహ్మ నందరెడ్డి గెలుపొందారు.

ఈయన 11వ శాసనసభ్యుడిగా శాసన సభలో అడుగు పెట్టనున్నారు.

## రుణ రికవరీ పెంపుతో కొత్తవారికి అవకాశం

ఒంగోలు : నగరంలో మెప్మా ద్వారా పొదుపు సమాఖ్యలకు ఇచ్చిన రుణాల రికవరీని పెంచాలని నగర సమాఖ్య అధ్యక్షురాలు డి.గీతాంజలి కోరారు. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నగరంలోని రెండు సమాఖ్యల పరిధిలోని పొదుపు సమాఖ్యల ప్రతినిధులతో సమావేశం జరిపారు. స్త్రీనిధి పథకం కింద ఒక్కో సమాఖ్యకు రూ.2.50లక్షలు రుణంగా ఇచ్చారన్నారు.

వాటికి సంబంధించిన రికవరీ 75శాతం ఉండాల్సి ఉండగా-ప్రస్తుతం 65శాతం మాత్రమే ఉందన్నారు. వెంటనే బ్యాంకులకు తిరిగి చెల్లించాలని సూచించారు. పొదుపు సంఘాలకు ఏర్పాటు చేసిన ఐవీఆర్ఎస్ విధానంపై అవగాహన కల్పించారు. పొదుపు గ్రూపుల సమాచారం, రుణాలు కోరుతూ చేసే దరఖాస్తు వివరాల కోసం ఈ సాంకేతిక పద్ధతిని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఓలు ఫణికుమారి, మాధవీలత, సుబ్బారావు, చక్రధర్, ఎలీషాబాబు, సునీత, రవీంద్ర పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉండి సేవలందించండి

డోన్ : రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలని డోన్ డివిజన్ ఏడీఏ రాఘవరెడ్డి అధికారులకు సూచించారు. స్థానిక పశు వైద్యశాల సమావేశ భవనంలో మంగళవారం ఎంపీఈవోలు, ఆత్మ సిబ్బందితో శిక్షణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఏఏ పంటలు సాగు చేశారనేది గ్రామాల్లో తిరిగి తెలుసుకొని ఆన్‌లైన్ బుకింగ్‌లో నమోదు చేయాలన్నారు. పంట నష్టపరిహారం విడుదలైన రైతులకు ఏవైనా పొరపాట్లు ఉంటే సంబంధిత అధికారులు వారి నుంచి వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ డివిజన్ వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

## వచ్చేది తెదేపా స్వర్ణయుగం

కోసిగి: 2019 ఎన్నికల్లో వచ్చేది తెదేపా స్వర్ణయుగమే అని జిల్లా తెలుగు యువత నాయకులు జ్ఞానేష్ అన్నారు. కోసిగిలో ఆయన తెదేపా కార్యకర్తలతో సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ.. ఇటీవల నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికల్లో భాగంగా ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని తెలిపారు. ప్రతిపక్ష నేతలు తెదేపా విజయం సాధించదని అదుపు లేకుండా సీఎంను విమర్శించడం సిగ్గుచేటన్నారు. వె%కాపాపై భారీ మెజారిటీతో తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందారని తెలిపారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాతనూరు సర్పంచి మారన్న, మాజీ సర్పంచి నర్సింహులు, ఎంపీటీసీ సభ్యుడు చిన్న నర్సింహులు, తెలుగు యువత నాయకుడు రాముడు పాల్గొన్నారు.

## మాతృభాషను మరవద్దు

పగిడ్యాల: ఆంగ్లంపై మోజుతో మాతృభాషను నిర్లక్ష్యం చెయ్యరాదని మండల విద్యాధికారి సుభాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతృభాష దినోత్సవాన్ని నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఎంత సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా మాతృభాషను మాత్రం మరువరాదని వివరించారు. అనంతరం తెలుగు సీనియర్ అధ్యాపకురాలు దస్తగిరమ్మ తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయకుడి లడ్డూ రూ.2 లక్షలు

ఇందుకూరుపేట : ఇందుకూరుపేట మండలంలోని నిడిముసలి గ్రామంలో వినాయకచవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహం వద్ద నిర్వాహకులు పెట్టిన 12 కిలోల లడ్డూకి వేలం నిర్వహించగా పలువురు పోటీ పడ్డారు. చివరికి అదే గ్రామానికి చెందిన కోట రాధాకృష్ణారెడ్డి అందరికన్న అధికంగా రూ.2 లక్షలకు పాడి దక్కించుకున్నారు. గత ఏడాది ఇక్కడే లడ్డు వేలాం నిర్వహించగా రూ.1.82 లక్షలకు పాడారు. ఈఏడాది అదనంగా రూ.18 వేలు పెరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భత్తల శరత్‌కుమార్‌రెడ్డి, లేబూరు సుకుమార్‌రెడ్డి, మంగళపూడి షతీష్‌రెడ్డి, కొండూరు కార్తీక్‌రెడ్డి, కొండ్లపూడి శ్రీనివాసులురెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు చిరమన సుధాకర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వినాయకుడి గ్రామోత్సవం నిర్వహించారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తం అవసరం

### డీఎంహెచ్‌వో వర సుందరం

నెల్లూరు : ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న క్రమంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి వరసుందరం వైద్య సిబ్బందికి సూచించారు. నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఆశా కార్యకర్తలు, హెచ్‌ఏలు, ఏఎన్ఎంలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్య సేవలను అందించడంలో ఏ మాత్రం అశ్రద్ధ వహించినా కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఎన్నిక

ఆదోని : ఆదోనిలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఎన్నికైంది. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వెంకటేశులు, అధ్యక్షుడిగా శేషు, ఉపాధ్యక్షులుగా మురళి, రవి, నాగరాజు, శ్రీకాంత్ మరి కొందరిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. పలు అంశాలపై వారు చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్బర్, నాయకులు రవి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఎస్ఎన్ కళాశాలలో

## టీసీఎస్ నైపుణ్యాభివృద్ధి తరగతులు ప్రారంభం

సంతనూతలపాడు : విద్యార్థులు భావ వ్యక్తీకరణతో పాటు సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని టీసీఎస్ వ్యాపారాభివృద్ధి విభాగం (బిజినెస్ డెవలప్‌మెంట్ వింగ్) మేనేజర్ స్మిత రమేష్ (చెన్నై) పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు సంస్థ నిర్వహిస్తున్న ఐవోఎన్ కార్యక్రమంలో భాగంగా... సంతనూతలపాడులోని ఎస్ఎస్ఎన్ ఇంజినీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉద్యోగ సాధనకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు... అరవై రోజుల పాటు ఆయా అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. వ్యక్తిగత నైపుణ్యాలతో పాటు జావా, డాట్‌నెట్, హార్డ్‌వేర్ నెట్ వర్కింగ్, మొబైల్ ఆప్స్ ఇలా అన్ని అంశాలపై నేరుగా శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. దీనివల్ల శిక్షణార్థులకు ఉపాధి అవకాశాలు సైతం మెరుగ్గా ఉంటాయన్నారు. కళాశాల ఛైర్మన్ వై..రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... కళాశాలలో టీసీఎస్ వంటి బహుళజాతి సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సువర్ణావకాశంలా భావించి విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీసీఎస్ ప్రతినిధి ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ జి.వి.కె.మూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట నవ్వేస్తే.. ధర ఏడిపిస్తోంది...



వెలిగండ్ల : కర్షకులు అహర్నిశలు కష్టించి పంటలు సాగు చేస్తున్నారు. తీరా పంట చేతికి వచ్చే సమయానికి ధరలు లేకపోతు న్నాయి. దీంతో ఉద్యాన పంటల రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారు. మండలంలోని హుస్సేన్‌పురం పంచాయతీ పరిధిలోని తమ్మినేనిపల్లిలో కర్నాటి వెంకటరెడ్డి అనే రైతు తనకున్న మూడు ఎకరాల పొలంలో ఒకటిన్నర లక్షల రూపాయలతో బొప్పాయి పంటను సాగు చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో టన్ను రూ.8 వేలు ఉండగా తీరా రెండు కోతల తర్వాత రూ.5 వేలకు దిగజారింది. పంటను వ్యాపారులు కొనుగోలు చేయడానికి రావటం లేదు.

దీంతో చెట్లకే కాయలు పండిపోయాయి. విధి లేని పరిస్థితుల్లో పొలం లోనే పారపోస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ నానా అవస్థలు పడి సాగు చేశారు. దిగుబడులు మంచిగా వచ్చి ఆనం దించే లోపే.. ధర లేక ఇబ్బంది పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్ఎంసీ సభ్యులకు త్వరలో శిక్షణ తరగతులు

### ఎస్ఎస్ఏ పీవో విశ్వనాథ్

సీతారామపురం : జిల్లాలో పాఠశాల యాజమాన్య కమిటీలు సమర్థంగా పనిచేసేందుకు అన్ని చర్యలు తీసుకోనున్నట్లు సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ ఇ.విశ్వనాథ్ అన్నారు. ప్రతి పాఠశాల సముదాయం స్థాయిలో ఎస్ఎంసీలకు జాబ్‌చార్టును రూపొందించి త్వరలో శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు.

ప్రతినెల నిర్వహించే సమావేశంలో మినిట్స్ నిర్వహించి ఆ వివరాలు జిల్లా కార్యాలయానికి చేర్చాలని ఆదేశాలిస్తున్నామన్నారు. ప్రతినెల నిర్వహించే ఈ సమావేశాలను పర్యవేక్షించే బాధ్యతను ఆయా మండలాల ఎంఈవోలకు అప్పగిస్తున్నామని, వారిపై పర్యవేక్షణకు సెక్టోరియల్ అధికారులను నియమించి ప్రతినెలా నివేదికలను అందజేసేలా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. విద్యాసంవత్సరంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు ఎస్ఎంసీలు తీసుకునే నిర్ణయాలను ప్రామాణికంగా తీసుకుంటా మన్నారు. నందిపాడు కేజీబీవీలో మొదటి అంతస్తుపనులను త్వరి తగతిన పూర్తిచేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఎంసీ సమావేశాల అజెండా వివరాలతో ఎంపీడీవో, తహ సీల్దారు, ఎంఈవోలతోపాటు అందరు ప్రజా ప్రతినిధులకు అందజేసి రశీదులు తీసుకోవాలని సూచి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంఈవో మస్తాన్‌వలీ ఉన్నారు.

## నత్తనడకన నాగలదిన్నె వంతెన

### ఏళ్లుగా ప్రయాణికులకు తప్పని ఇబ్బంది

నందవరం : రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానిస్తూ నందవరం మండలం నాగలదిన్నె వద్ద తుంగభద్ర నదిపై నిర్మిస్తున్న వంతెన పూర్తవకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2009లో వచ్చిన భారీ వరదలకు ఇది కూలిపోయిన సంగతి తెలిసిందే. 2011లో ఇక్కడ వారధి నిర్మాణ పనులు ప్రారంభించారు. ప్రారంభించి ఆరేళ్లు కావస్తున్నా పనులు పూర్తికాకపోవడంతో నదిదాటేందుకు ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర నదిలో ప్రవాహం మొదలైంది. దీంతో ప్రయాణికులు పుట్టి(పడవ)లో అవతలి ఒడ్డుకు వెళ్తున్నారు. జిల్లా పశ్చిమ ప్రాంతానికి తెలంగాణలోని పులికల్, ఐజ, శాంతినగర్, గద్వాలలో సంబంధ బాంధవ్యాలు ఎక్కువ. దీంతో ఇక్కడ నది దాటే ప్రయాణికుల సంఖ్య రోజూ వందల్లో ఉంటుంది. వంతెన లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.

## చంద్రబాబు పనితీరుకు పట్టం

**- రాష్ట్రంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు**

**- మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు**

ఆదోని : ఆదోనిలో తెదేపా నాయకుల సంబరాలు అంబరాన్నంటాయి. నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆనందంలో మునిగిపోయారు. బాణసంచా కాలుస్తూ మిఠాయిలు పంచి పెట్టారు. తెదేపా కార్యాలయం నుంచి ర్యాలీగా ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మీనాక్షినాయుడు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరుకు నంద్యాల ప్రజలు పట్టం కట్టారన్నారు. ఎప్పుడూ జరగనివిధంగా రాష్ట్రంలో అభివృద్ధి పనులు సాగుతున్నాయని చెప్పారు. కాకినాడ ఎన్నికల్లోనూ తెదేపా అన్ని స్థానాల్లో విజయఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

వైకాపా నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడారని అన్నారు. అంతకుముందు రెండో పట్టణ సీఐ శివశంకర్, పోలీసులు వచ్చి కోడ్ ఉందని, ర్యాలీ చేయకుడదని అడ్డుకునేందుకు ప్రయ త్నించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నేత ఉమాపతి నాయుడు, నాయకులు భాస్కర్‌రెడ్డి, ఎలిగే పాండురంగ విఠల్ రావు, రామస్వామి, దేవేంద్రప్ప, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదోని : ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామంలో తెదేపా నాయకులు సంబరాలు చేసుకొన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు దేవేంద్రప్ప ఆధ్వర్యంలో పెద్దఎత్తున బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాఘవేంద్ర ఆచార్, గర్జప్ప, మల్లి, గురులింగప్ప, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు న్యాయ విజ్ఞాన సదస్సు

ఒంగోలు : క్షేత్రస్థాయిలో గృహహింస, బాల్య వివాహాల నిలుపుదల వంటి కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొనే అంగన్‌వాడీ కార్యకర్తలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అండగా ఉంటుందని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటాద్రి తెలిపారు. రామ్‌నగర్‌లోని స్త్రీ శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ సమావేశ మందిరంలో సోమవారం బాలలు, మహిళలు, చట్టాలు అన్న అంశంపై అంగన్‌వాడీ కార్యకర్తలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలు క్రిమినల్ కేసులను ఎదుర్కొనే నేపథ్యంలో వారికి ఉచిత న్యాయ సేవలను అందిస్తామన్నారు.

ప్రాజెక్టు అధికారి లక్ష్మీదుర్గ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జ్యోతి సుప్రియ, సరళ, సులోచన, అంగన్‌వాడీ పర్య వేక్షకులు, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూమా కుటుంబమంతా ప్రజా సేవకే

నంద్యాల : నంద్యాల నియోజకవర్గ ప్రజలు భూమా బ్రహ్మానందరెడ్డికి మంచి మెజార్టీ ఇచ్చి నాన్న నాగిరెడ్డిని మళ్లీ బతికించారని రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి అఖిలప్రియ అన్నారు. నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా బ్రహ్మానందరెడ్డి గెలుపొందిన అనంతరం ఆమె ఈనాడు-ఈటీవీతో మాట్లాడుతూ ఉప ఎన్నికల ప్రచారం సమయంలో నంద్యాల ప్రజలకు ఒకటే చెప్పాం. మీరు ఓట్లు వేసేది మాకు కాదు, మీ ప్రగతి కోసమేనని వివరించామన్నారు.

దివంగత నేత భూమా నాగిరెడ్డి చనిపోయే ముందు రోజు కూడా ముఖ్యమంత్రి వద్ద నంద్యాల అభివృద్ధి గురించే మాట్లాడారన్నారు. ఆ మాట మేరకే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు భూమా ఆశయాల మేరకు పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టడంతో విజయం సులువుగా సాకార మైందని చెప్పారు. ఈ విజయంతో నంద్యాల ప్రజలు భూమా కుటుంబంపై మరింత బాధ్యత పెట్టారన్నారు. బాధ్యతల నుంచి తప్పుకోకుండా కుటుంబ సభ్యులంతా మరింత కష్టపడి ప్రజల మెప్పు పొందుతామన్నారు. భూమా నాగిరెడ్డి రాయలసీమ సమస్యలపై పోరాడే వారని, తాము కూడా ఆ సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు. నంద్యాల అభివృద్ధికి అడ్డుపడుతున్న శిల్పా మోహన్‌రెడ్డిని ఓడించాలనే కసి కూడా ప్రజల్లో బలంగా ఉండటం వల్ల ఈ మెజార్టీ వచ్చిం దన్నారు. వైకాపా అధినేత జగన్ మోహన్‌రెడ్డి 13 రోజులు నంద్యాలలో మకాం వేసి ప్రచారం చేసినా నంద్యాల ప్రజలు నమ్మలేదన్నారు. పార్టీ మారిన వ్యక్తికి టిక్కెట ఇచ్చారని, ఆ వ్యక్తి గతంలో 13 ఏళ్లు అధికారంలో ఉన్నా పట్టణ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్లే ఓడించారని వివరించారు.

## ఇది ప్రజా విజయం

### - తెదేపా జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు



కర్నూలు : నంద్యాల ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారని, ఇది ప్రజా విజయమని తెదేపా జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. పార్టీ జిల్లా కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ నోటి దురుసే వారి పార్టీ కొంపముంచిందని, నంద్యాలలో పోటీ చేసింది శిల్పా మోహన్‌రెడ్డి కాదని, స్వయాన జగనే పోటీ చేశారని ఎద్దేవా చేశారు. ఒక పార్టీ అధినేత 13 రోజులపాటు ఒకే ప్రాంతంలో తిష్టవేసి ప్రచారం చేయడం విడ్డూరమన్నారు.

వైకాపా ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా ప్రజలు అభివృద్ధి వైపే నిలిచారని, ఈ విజయాన్ని నంద్యాల ప్రజలకే అంకితం ఇస్తున్నట్లు సోమిశెట్టి చెప్పారు. వైకాపాకు ఇవే చివరి ఎన్నికలని, 2019లో ఆ పార్టీ గల్లంతవుతుందన్నారు. ఉప ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా మని చెప్పిన శిల్పా మోహన్ రెడ్డి ప్రజాతీర్పును గౌరవించి తక్షణమే రాజ కీయాల నుంచి వైదొలగాలని హితవు పలికారు. తెదేపాలో పదవులను అను భవించి పార్టీకి ద్రోహం చేసిన శిల్పా సోదరులకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ శిల్పా చక్రపాణిరెడ్డిని రెండు సార్లు శాసనమండలి సభ్యులుగా ఎంపిక చేస్తే పార్టీకి వెన్ను పోటు పొడిచారని, అందుకే నంద్యాల ప్రజలు వారికి గుణపాఠం చెప్పారన్నారు.

ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి ఆర్పించారు. అనంతరం పార్టీ కార్యా లయం ఎదుట బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఆకెపోగు ప్రభాకర్, నంద్యాల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపును పురస్కరించుకుని ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి ఇంటి వద్ద సంబరాలు నిర్వహించారు.

పార్టీ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరయాదవ్, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, మిఠాయిలతో ఆనందాన్ని పంచుకున్నారు. స్థానిక మౌర్యఇన్ హోటల్‌లో పార్టీ నగర అధ్యక్షులు తిరుపాల్‌బాబు ఆధ్వర్యంలో సంబరాలు చేశారు.

## ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టేందుకు చర్యలు

నెల్లూరు : ఎర్రచందనం అక్రమరవాణాను అరికట్టేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామని జిల్లా అటవీ శాఖధికారి (టెరిటోరియల్) రామ్మోహనరావు తెలిపారు. జిల్లా అటవీశాఖ డీఎఫ్‌వోగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అటవీకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎర్రచందనం స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీశాఖ ద్వారా ప్రభుత్వం చేపడుతున్న పతకాలను సక్రమంగా జరిగేలా కృషి చేస్తా నన్నారు. నర్సరీలను మోడల్‌గా తీర్చిదిద్దుతా మని తెలిపారు.

లక్ష్యం మేరకు మొక్కలు నాటే కార్యక్రమంతో పాటుగా నర్సరీలలో ప్రజలకు అందుబాటులో ఎప్పుడు మొక్కలను ఉంచుతా మన్నారు. అటవీభూములు అన్యా క్రాంతం కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటామన్నారు.

## ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

కర్నూలు : హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కె.జగన్నాథరెడ్డి అన్నారు. స్థానిక జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ మైదానంలో మంగళవారం క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి ఆర్చరీ, అథ్లెటిక్స్ పోటీలను ఆయన ప్రారంభించారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు క్రీడల కోసం అత్యధికంగా నిధులు కేటాయిస్తున్నాయని తెలిపారు. యువ క్రీడాకారులు క్రీడల్లో రాణించి జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని కోరారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# మిర్చి రైతులకు
# రూ.5.90 కోట్ల ప్రభుత్వ రాయితీ

దాచేపల్లి : పల్నాడు ప్రాంతంలోని మిర్చి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5.90 కోట్లకు రూ.5.74 కోట్ల రాయితీ వచ్చినట్లు పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ అధ్యక్షుడు మునగా నిమ్మయ్య చెప్పారు. స్థానిక యార్డు కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కృషితో నడికూడి యార్డులో మిర్చి కొనుగోలు కేంద్రాన్ని పెట్టినట్లు తెలిపారు. దాదాపు రెండు నెలల పాటు మాచర్ల, గురజాల నియోజకవర్గాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 2,200 మంది రైతులు 34,540 క్వింటాళ్ల మిర్చిని బయ్యర్లు కొన్నట్లు పేర్కొన్నారు. క్వింటా ధర సగటున రూ.4 వేలు పడిందన్నారు. ఆ క్వింటాకు రూ.1500 చొప్పున ఒక్కొక్కరికీ 20 క్వింటాళ్లకు రూ.30 వేల రాయితీని ప్రభుత్వం ఇచ్చినట్లు వివరించారు. యార్డు ద్వారా మిర్చిని అమ్ముకున్న వారికి ఇప్పటి వరకు రూ.5.74 కోట్ల రాయితీ వచ్చినట్లు చెప్పారు. మిగతా రూ.24 లక్షల రాయితీ కూడా త్వరలో వస్తుందన్నారు. ఆ రైతుల బ్యాంకు ఖాతాల్లోనే జమ అవుతాయని చెప్పారు. అయితే యార్డులో మిర్చి సాధారణ అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిపారు. పల్నాడు రైతులకు రూ.5.90 కోట్ల రాయితీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు. దీనికి విశేష కృషి చేసిన యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి మూలగొండ్ల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రభుత్వం నుంచి ఉత్తమ అధికారి అవార్డు కూడా అందుకున్నట్లు పేర్కొన్నారు. ఆయనను ఘనంగా సత్కరించారు. సమావేశంలో డైరెక్టర్ వల్లంబొట్ల అమర్, పర్యవేక్షకులు బాలశౌరీ, శివారెడ్డి, సాంబశివరావు, ఏఎమ్మెస్ బోసుబాబు పాల్గొన్నారు.

# తెదేపా కార్యాలయాల్లో విజయోత్సవాలు



పట్టాభిపురం : నంద్యాల ఉపఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబును నోటి కొచ్చినట్లు మాట్లాడిన జగన్‌కు జనం తమ ఓట్లతో బుద్ధి చెప్పారని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా విజయఢంకా మోగించడంతో జిల్లా పార్టీ కార్యాలయంలో విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ నంద్యాల ఉపఎన్నికల్లో ఓటర్లు చరిత్రాత్మక, సంచలన తీర్పు ఇచ్చారన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అనారోగ్యంతో మృతి చెందితే సంప్రదాయానికి విరుద్ధంగా ఏకగ్రీవానికి సహకరించకుండా ఎన్నికల్లో పోటీ పెట్టి, శాసనసభలో భూమా నాగిరెడ్డి సంతాప తీర్మానానికి హాజరుకాని జగన్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శనక్కాయల అరుణ, మిర్చియార్డు వైస్ ఛైర్మన్ కొత్తూరి వెంకట్, నాయకులు భుజంగరాయలు, కంచర్ల శివరామయ్య, చిట్టాబత్తిన చిట్టిబాబు, బొబ్బిలి రామారావు, పోతురాజు ఉమాదేవి, నల్లపనేని విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇకపై వైకాపా మనుగడ సాగించడం కష్టమని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, డాక్టర్ ఏఎస్ రామకృష్ణ పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా విజయం సాధించడంతో రాష్ట్ర తెదేపా కార్యాలయంలో విజయోత్సవాలు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డొక్కా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల నాటికి వైకాపా మూతపడటం ఖాయమని, అందుకే మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి బృందం కొత్త పార్టీ పెట్టేందుకో, కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకో ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి, నంద్యాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు పడ్డ కష్టానికి దక్కిన విజయమన్నారు. మిర్చియార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమంలో దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, పార్టీ నాయకులు బోనబోయిన శ్రీనివాసరావు, కోవెలమూడి రవీంద్ర(నాని), వట్టికూటి హర్షవర్ధన్, షేక్ లాల్‌వజీర్, దారపనేని నరేంద్ర, దామచర్ల శ్రీనివాసరావు, ముత్తినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు
# న్యాయం చేసే వరకూ పోరాడతాం

రేపల్లె : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేవరకూ తమ పార్టీ పోరాడుతుందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక నెహ్రూ బొమ్మ కూడలిలో అగ్రిగోల్డ్ ఏజెంట్లు, వినియోగదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల మాట్లాడుతూ.. ఇప్పటి వరకూ 145 మంది అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అగ్రిగోల్డ్ ఎనిమిది రాష్ట్రాల్లో రూ. 76 వేల కోట్లు దరావతులు సేకరిస్తే అందులో తెలుగు రాష్ట్రాల్లో రూ 35 వేల కోట్లు పైగా సేకరించిందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల వద్ద అధిక వడ్డీ లభిస్తుందని దరావతులు సేకరించి నిరుద్యోగులకు అధిక కమిషన్ పొందవచ్చని ఆశలు కల్పించి మోసగించారన్నారు. వెంటనే బాధితులకు న్యాయం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

కార్యక్రమంలో అగ్రిగోల్డ్ ఏజెంట్లు, వినియోగదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి విశ్వనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి వి తిరుపతిరావు, సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు జయసింహ, జంగాల అజయ్ కుమార్, గొటుటముక్కల బాలాజీ, కన్నెగంటి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా రాయచోటి నిలవాలి
## శాంతి కమిటీ సమావేశంలో ఎస్పీ బాబూజీ అట్టాడ పిలుపు

రాయచోటి : మత సామరస్యానికి రాయచోటి ప్రతీకగా నిలవాలని జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడా పేర్కొన్నారు. స్థానిక పట్టణ పోలీసు స్టేషన్ ఆవరణలో జరిగిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయచోటిలో శాంతి, మత సామరస్యానికి ఎన్నటికి లోటు ఉండకూడదన్నారు. ఇక్కడి ప్రజల మనోభావాలు, కలిసి మెలసి జీవించే స్వభావం తనకు ఎంతగానో నచ్చాయన్నారు. కేవలం పండగల సందర్భంగానే కాకుండా అన్ని వేళలలా ప్రజలు శాంతియుతంగా ఉండాలన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. మంచి మిత్రులు కనిపిస్తే స్నేహభావంలో చేయిచేయి కలిపి ఐక్యత చాటుకునే వాళ్లమన్నారు. చరవాణిలు రావడంతో చేతులు కలుపుకునే అలవాటు దూరం కావడం మంచిది కాదన్నారు. పల్లెలు, పట్టణాలలో పండగ వాతావరణాన్ని మరిచిపోతున్నారని, అసలు పండగ వాతావరణాన్ని సృష్టించేందుకు పెద్దలు కృషి చేయాలన్నారు.

సమాజంలో సంప్రదాయ విషయాలు తప్ప రెండో విషయాల జోలికి వెళ్లకూడదన్నారు. చిన్నపాటి సమస్య తలెత్తినా రాద్ధాంతం వరకు తీసుకెళ్ల కూడదన్నారు. చట్టం అమలు చేసేందుకు పోలీసు శాఖ ఉందని చెప్పారు. కేవలం సమాచారం చేరవేసే వరకే ప్రజలు పరిమితం కావాలన్నారు. జిల్లాలోని అన్ని పట్టణాలతో పోల్చితే రాయచోటికి ప్రత్యేకత ఉందన్నారు.

# నాణ్యత లేని సరకులు తీసుకుంటే చర్యలు
## సీడీపీవోలకు మంత్రి పరిటాల సునీత హెచ్చరిక



మంగళగిరి : నాణ్యమైన విద్య అందించటానికే రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీమోడల్ స్కూల్సుగా అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర మంత్రి పరిటాల సునీత చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని బ్యాంకుకాలనీలోని అంగన్‌వాడీ ప్రీమోడల్ స్కూలును ఆమె పరిశీలించారు. చిన్నారులకు కల్పించిన వసతులు పరిశీలించిన ఆమె కేంద్రం నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు మేలు చేయటానికి నిర్దేశించిన అన్నఅమృతహస్తం పథకం సక్రమంగా అమలు చేయటానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అన్నఅమృత హస్తం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న బియ్యం, గుడ్లు, కందిపప్పు, పాలు నాణ్యత లేకపోతే వాటిని వెనక్కి పంపాలని సీడీపీవోలను ఆదేశించామని అన్నారు. నాణ్యత లేని సరకులు తీసుకుంటే సీడీపీవోలపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో కొన్నిచోట్ల సీడీపీవోలు రాజీ ధోరణితో ఉంటున్నారని వారిని మందలించి దారిలో పెట్టామని తెలిపారు. అంగన్‌వాడీ ప్రీస్కూలులో చిన్నారులతో ఆమె కొద్ది సేపు గడిపారు. గుడ్లు, ఇతర సరకుల నాణ్యతను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు కూర్చోటానికి కావాల్సిన కుర్చీలు సమకూర్చటానికి దాతల సహకారాన్ని ఆమె కోరారు. ఇందుకోసం సర్పంచులు, పురపాలకసంఘ అధ్యక్షులు సహకారం ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పురపాలక సంఘ అధ్యక్షుడు గంజి చిరంజీవి, కమిషనర్ నాగేశ్వరరావు, పీడీ సుఖజీవనరావు, సీడీపీవో భారతి, డీఈ పంచుమర్తి ఏడుకొండలు పాల్గొన్నారు.

# బ్ర.మఠం చేరుకున్న బీసీ రాజకీయ సంకల్ప యాత్ర

బ్రహ్మంగారిమఠం : బీసీ నాయకులు చేపట్టిన రాజకీయ సంకల్ప యాత్ర బ్రహ్మంగారిమఠం మండలం చేరుకుంది. ఆంధ్రప్రదేశ్ బీసీ మహాసభ రాష్ట్ర కన్వీనర్ అవ్వారు మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక బీసీ నాయకులు పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయం వద్ద తమ డిమాండ్లను వినిపిస్తూ నినాదాలు చేశారు. చట్టసభల్లో, పదోన్నతుల్లో బీసీలకు రిజర్వేషన్లు, ఉప ప్రణాళికలను అమలు చేయాలని, బీసీల్లోకి ఇతర కులాలను చేర్చవద్దంటూ డిమాండు చేశారు. అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ నాయకులు నరసింహులు, శాలివాహన సంఘం నాయకులు వెంకటసుబ్బయ్య, బీసీ మహాసభ యువజన నాయకులు కత్తి రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే తెదేపాను గెలిపించింది

కడప : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధిని చూసి నంద్యాల ప్రజలు తెదేపాకు బ్రహ్మరథం పట్టారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి అన్నారు. కడపలో ఆయన మాట్లాడుతూ ప్రపంచం మెచ్చే విధంగా యావత్తు సీఎం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రశంసలు కురిపిస్తుంటే ప్రతిపక్ష నాయకులు మాత్రం ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఏకంగా 13 రోజులు నంద్యాలలో తిష్టవేసిన ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డికి ప్రజలుసరైన రీతిలో బుద్ధిచెబుతూ తెదేపాకు పట్టం కట్టారన్నారు. జగన్ చెప్పినట్లుగానే ధర్మం గెలిచిందని, రానున్న రోజుల్లో కూడా సీఎం చంద్రబాబుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. జగన్ చేసిన వ్యాఖ్యలు, దురుసు మాటలను చూసిన నంద్యాల ప్రజలు అసహ్యించుకుని తెదేపాకు అఖండ మెజారిటీతో విజయాన్ని అందించారని స్పష్టం చేశారు.

కడప ఎన్టీఆర్ కూడలిలో తెదేపా నాయకులు సంబరాలు చేశారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన వేడుకల్లో అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. బాణ సంచా కాల్చి డప్పులతో నృత్యాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు హరిప్రసాద్, పీరయ్య, జిలానీ, సుభాన్‌బాషా, గోపిశెట్టి నాగరాజు, మల్లేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడు పోటీ చేసే అవకాశమేదీ?

కడప : నంద్యాల ఉపఎన్నికల్లో అధికార తెదేపా సామ, ధాన, భేద దండోపాయాలను ఉపయోగించడం, అధికార యంత్రాంగాన్ని తమకు అనుకూలంగా మలచుకుని డబ్బు పంపిణీ చేయడంతో విజయం సాధించిందని కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధికార ప్రతినిధి నీలి శ్రీనివాసరావు ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీని కట్టడి చేసిన పోలీసులు తెదేపాను అడ్డుకోలేదన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే సామాన్యుడు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకుండా పోతుందన్నారు.

ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టన్నారు. ఈ ఉప ఎన్నికల్లో భూమా నాగిరెడ్డి కుటుంబం పట్ల సానుభూతి కూడా పనిచేసిందన్నారు. ఓటరు తీర్పును గౌరవిస్తూ భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు.

# సీ గ్రేడు వస్తే కఠిన చర్యలే!
## - కలెక్టర్ బాబూరావు

కడప : కడప జిల్లా అంతా అభివృద్ధి సాధించాలంటే ప్రతి మండలంలో ప‌గతి సాధించాలని కలెక్టర్ బాబూరావు సూచించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ఆయన క్షేత్రస్థాయి అధికారులతో దృశ్యమాధ్యమంలో సమీక్ష చేశారు కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతి అధికారి పనితీరుపై గ్రేడింగ్ ఇస్తున్నారని ఇందులో సీ గ్రేడు వస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే వనం మనంలోనూ, గృహనిర్మాణ రంగంలో వెనుకబడి ఉన్నామని ఇందుకోసం ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఫారం పాండ్స్ నిర్మాణంలో కడప జిల్లా ముందుందని, అదే పద్ధతిలో ఇతర రంగాల్లో కూడా ముందుకు పయనించాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల అంశంపై కలెక్టరేట్‌లో సమీక్ష చేస్తామని, అందరూ హాజరుకావాలని ఆదేశించారు.

మరుగుదొడ్ల అంశంపై ఈనెల 31న మండలస్థాయిలో గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్, ఇతర అధికారులు సీఎం దృశ్యమాధ్యమ సమీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమానికి వివిధశాఖల అధికారులు నరసింహారావు, తిప్పేస్వామి, ప్రసాద్, నాగేశ్వర్రావు, రామచంద్రారెడ్డి, శ్రీలక్ష్మీ, సుబ్రహ్మణ్యం, మమత, ఖాదర్‌బాషా తదితరులు హాజరయ్యారు.

# కొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలి



చిలకలూరిపేట : నూతన ఆవిష్కరణలకు నవోదయాలు నాంది పలకాలని పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ పి.పార్వతి కోరారు. చిలకలూరిపేట మండలం మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయలో మూడు రోజుల పాటు నిర్వహించిన దక్షిణ భారతదేశ ప్రాంతీయ స్థాయి కబడ్డీ, వైజ్ఞానిక ప్రదర్శన పోటీల ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దాన్ని సాధించేందుకు నిజాయతీగా కృషి చేయాలన్నారు. స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. చదువుల్లో, ఆటల్లో రాణించి మన దేశానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.

ధనలక్ష్మి గ్రూప్ సంస్థల డైరెక్టర్ పేర్ని వీరనారాయణ మాట్లా డుతూ కార్పొరేట్ సంస్థలకు దీటుగా నవోదయ విద్యాలయాలు పని చేస్తున్నాయన్నారు. నిర్వ హించిన పోటీలతో విద్యార్థులలో జాతీయ సమైఖ్యత పెంపొందుతుందన్నారు. నవోదయ విద్యాలయ సమితి ప్రాంతీయ సహాయ సంచాల కుడు బి.ప్రభాకర్ మాట్లాడుతూ నవోదయ విద్యాలయాల ద్వారా ఎంతో మంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, డాక్టర్‌లు, శాస్త్రవేత్తలు రూపుదిద్దుకున్నారన్నారు. ప్రాంతీయ స్థాయి పోటీల పరిశీలకుడు గుణశేఖరన్ మాట్లాడుతూ పోటీలు విజయవంతంగా నిర్వహించిన మద్దిరాల నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులను అభినందించారు.

విద్యాలయ ప్రిన్సిపల్ ఎన్‌వీడీ విజయకుమారి, వైస్ ప్రిన్సిపల్ ఎన్.వీరరాఘవయ్య నవోదయ ప్రగతి ని వివరించారు. అధ్యాపకులు బి.ఆదినారాయణ, బ్రహ్మానందరెడ్డి, డాక్టర్ సుధీర్ కుమార్, లక్ష్మణరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వైజ్ఞానిక, కబడ్డీ పోటీలలో విజేతలైన వారికి బహుమతులను అందజేశారు.

దక్షిణ భారతదేశ నవోదయ విద్యాలయాల ప్రాంతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో 6 విభాగాలలో 12 ప్రదర్శనలు కాన్పూరులో జరిగే జాతీయ స్థాయి ప్రదర్శన పోటీలకు ఎంపికయ్యాయి. సైన్స్ విభాగంలో మద్దిరాల జవహర్ నవోదయకు ప్రథమ స్థానం లభించింది. విద్యార్థిని కెఎం షిఫాకు ఈ బహుమతి దక్కింది. మైసూర్ నవోదయ విద్యార్థిని అర్జున్ ఎస్ గౌడాద స్మార్ట్ ఐడల్ హెల్మెట్ ప్రదర్శనకు ద్వితీయ స్థానం, నల్గొండ నవోదయ విద్యార్థి బి.అరవింద్ ప్రదర్శనకు తృతీయ స్థానం దక్కింది.

# క్రీడా స్ఫూర్తితో విజయం కోసం కృషి చేయాలి
## - నగర మేయరు కోనేరు శ్రీధర్




విజయవాడ : క్రీడా స్ఫూర్తితో విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగర మేయరు కోనేరు శ్రీధర్ పేర్కొన్నారు. జిల్లా సెపక్ తక్రా సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు దండమూడి రాజగోపాలరావు నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న 5వ దక్షిణ భారత అంతర్ రాష్ట్ర సీనియర్ (స్త్రీ, పురుషుల) సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్ ప్రారంభ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దక్షిణ భరతావని నుంచి విచ్చేసిన పలువురు క్రీడాకారులు, క్రీడాధికారులకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటల్లో ఓడినా నిరాశపడకుండా విజయం వైపు పయనించాలన్నారు. విజయవాడ నగరానికి క్రీడల్లో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కబడ్డీ, వెయిట్ లిఫ్టింగ్, ఆర్చరీ వంటి పలు జాతీయ పోటీలు నిర్వహించారన్నారు. ఆర్చరీలో నగరానికి చెందిన స్వర్గీయ చెరుకూరి లెనిన్, వెన్నం జ్యోతిసురేఖ, చదరంగంలో అర్జున, పద్మశ్రీ అవార్డు గ్రహీత కోనేరు హంపి రాణించి నగరానికి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారన్నారు. వీఎంసీ ఆధ్వర్యంలో 28 ఉన్నత పాఠశాలలు ఉన్నాయని, ఈ పాఠశాలల నుంచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆయా పోటీల్లో పాల్గొనేందుకు అయ్యే ఖర్చులను నగర పాలక సంస్థ భరిస్తుందన్నారు. గౌరవ అతిథిగా హాజరైన నగర పాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ ఇదే స్టేడియంలో అంతర్జాతీయ షట్లర్ ప్రకాష్ పడుకొనే ఆడారన్నారు. నగరానికి చెందిన వెన్నం జ్యోతిసురేఖ విలువిద్యలో అర్జున అవార్డుకు ఎంపికవడం చాలా అభినందించదగ్గ విషయమన్నారు. ఫుట్‌బాల్, వాలీబాల్, జిమ్నాస్టిక్స్ క్రీడలతో మిళితమై ఉన్నదే సెపక్ తక్రా అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన జాతీయ సెపక్ తక్రా సమాఖ్య అధ్యక్షుడు ఎస్ఆర్ ప్రేమ్‌రాజ్ మాట్లాడుతూ తక్కువ స్థలంలో ఆడే ఆటని, రాష్ట్రంలో పలు జాతీయ, అంతర్జాతీయ పోటీలు నిర్వహించామన్నారు. క్రీడా కోటాలో ఈ క్రీడను కూడా ప్రవేశపెట్టే విధంగా సహకరించాలన్నారు. మరో అతిథి శాప్ ఓఎస్‌డీ పి.రామకృష్ణ మాట్లాడుతూ పలు జాతీయ పోటీలకు నగరం వేదికగా మారిందన్నారు. ఇటీవల జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయన్నారు. 5వ దక్షిణ భారత సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్ నిర్వహణకు శాప్ రూ.4లక్షలు ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. జిల్లా సెపక్ తక్రా సంఘం ఛైర్మన్ బొండా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత పదేళ్లుగా ఈ క్రీడను నగరంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అనంతరం నగర మేయరు ఛాంపియన్‌షిప్‌ను లాంఛనంగా ప్రారంభించినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ముందుగా రంగురంగుల జెండాలు చేతబట్టి సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినులు అగ్రభాగాన నవడగా.. పలు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ చేస్తూ అతిథులకు గౌరవ వందనం చేశారు. అనంతరం చిల్డ్రన్స్ మాంటిస్సోరి హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు స్వాగతం.. స్వాగతం.. సుస్వాగతం..అంటూ స్వాగత నృత్యం అతిథులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో జాతీయ సెపక్ తక్రా సమాఖ్య కార్యదర్శి యోగీందర్ సింగ్ దహియా, సౌత్ జోన్ కన్వీనర్ డి.బాలమురుగన్, రాష్ట్ర క్రీడాధికారి, యోగా సమన్వయకర్త పి.రవీంద్రనాథ్, రాష్ట్ర సెపక్ తక్రా సంఘం కార్యదర్శి జి.శ్రీనివాసులు, జిల్లా సంఘం అధ్యక్షుడు పువ్వాడ బాలమురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎం.ఓబుల్‌రెడ్డి, ఛాంపియన్‌షిప్ కార్యనిర్వాహక కార్యదర్శి సింహాద్రి రమేష్, డీఎస్‌డీవో బి.శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ సీహెచ్‌సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# వీళ్లిద్దరూ ఉంటేనే..

## యువరాజ్ సింగ్, సురేశ్ రైనా



న్యూఢిల్లీ: వచ్చే వన్డే వరల్డ్ కప్ వరకూ మహేంద్ర సింగ్ ధోని స్థానాన్ని భారత జట్టులో ఎవరూ భర్తీ చేయలేరని గత రెండు రోజుల క్రితం పేర్కొన్న వీరేంద్ర సెహ్వాగ్.. తాజాగా మిడిల్ ఆర్డర్ ఆటగాళ్లు యువరాజ్ సింగ్, సురేశ్ రైనాలను కూడా వెనుకేసుకొచ్చాడు.

వచ్చే వరల్డ్ కప్‌లో భారత జట్టు సమతుల్యంగా ఉండాలంటే యువరాజ్, సురేశ్ రైనాలు ఉండాల్సిందేనని పరోక్ష హెచ్చరిక చేశాడు. ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న భారత జట్టులో చోటు దక్కని యువరాజ్, రైనాల అనుభవాన్ని పరిగణలోకి తీసుకుని వారి ఎంపికపై దృష్టి పెట్టాలన్నాడు. వారిద్దరూ మిడిల్ ఆర్డర్‌లో కీలక ఆటగాళ్లనే సంగతి జట్టు యాజమాన్యం తెలుసుకోవాలన్నాడు. శ్రీలంక పర్యటనకు గాను వీరి స్థానాల్లో చోటు దక్కించుకున్న మనీష్ పాండే, కేదర్ జాదవ్ లకు పెద్దగా అనుభవం లేదని విషయాన్ని ఇక్కడ మనం అంగీకరించాల్సి ఉందన్నాడు.

భారత జట్టు మిడిల్ ఆర్డర్ పటిష్టంగా ఉండాలంటే మనీష్, జాదవ్ ల అనుభవం అంతగా సరిపోదని సెహ్వాగ్ తన అభిప్రాయంగా చెప్పాడు. ఒకవేళ వచ్చే వరల్డ్ కప్ కు మనీష్, జాదవ్ లు జట్టులో ఉండాలంటే మాత్రం అప్పటికి వారిద్దరూ వంద వన్డే మ్యాచ్ లు ఆడిన అనుభవం సంపాదించుకోవాలన్నాడు. అప్పుడే వారు వరల్డ్ కప్ కు సరైన ప్రణాళికతో సిద్ధం కావడానికి ఆస్కారం ఉంటుందన్నాడు.

ఏదొక మ్యాచ్ ను బట్టి ఒక ప్రధాన ఆటగాడి ఆటను అంచనా వేయొద్దని సెహ్వాగ్ హితవు పలికాడు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు జూడో జట్టు ఎంపిక



విజయవాడ : జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 1వ తేదీ నుంచి 3 రోజుల పాటు ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ జూడో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే జిల్లా జట్టును ఆ సంఘం ప్రధాన కార్యదర్శి నామిశెట్టి వెంకట్ సోమవారం ప్రకటించారు. బాలికల విభాగంలో ఎస్‌కే కరిష్మా, ఎస్‌కే రేష్మా, బాజీ షరీఫా, నస్రీన్, ఆర్.యస్మిత, షాహిన్ సుల్తాన్, కె.వెన్నెల, జి.అశ్విని, ఎ.సురేఖ, పి.హరిత, ఎన్.ప్రభావతి, జి.ఉష్రశీలు ఎంపిక య్యారు. బాలుర విభాగంలో వై.మోహన్ మణికంఠ, పి.చిన్ని సత్యనారాయణ రాజు, ఎ.గగన్ సాయి, పి.రాము, శశివర్ధన్‌రెడ్డి, జి. జితేంద్ర నాగసాయి, ఆర్.అజయ్, పి.ప్రసాద్, నితిన్, బి.వెంకటేష్, ఎం.వర్రపసాద్, టి.నవీన్‌లు ఎంపికయ్యారు.

# ఓవరాల్ ఛాంపియన్‌గా తూర్పుగోదావరి జిల్లా జట్టు

లేపాక్షి: లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో మూడు రోజులుగా నిర్వహించిన ప్రాంతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు ముగిశాయి. పోటీలకు దక్షిణ భారతదేశంలోని కాలికట్, చిత్రదుర్గ, తూర్పుగోదావరి, ఎర్నాకులం, హసన్, కొప్పల్, మెదక్, కరైకల్ క్లస్టర్ల నుంచి 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీల్లో మొదటి నుంచి అన్ని విభాగాల్లో ప్రతిభ చాటిన తూర్పుగోదావరి క్లస్టర్ విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను సాధించారు. బాలురు అండర్-19, అండర్-17, అండర్-14 విభాగంలో తూర్పు గోదావరి, బాలికలు అండర్-19 విభాగంలో ఎర్నాకులం, అండర్-17, అండర్-14 విభాగంలో తూర్పుగోదావరి క్లస్టర్ పరిధిలోని విద్యాలయాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీరికి బాస్కెట్‌బాల్ కోచ్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనిలు బహుమతులు అందించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని గెలుపునకు నాందిగా తీసుకోవాలని బాస్కెట్‌బాల్ కోచ్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనిలు పేర్కొన్నారు.

ప్రాంతీయ స్థాయి బాస్కెట్‌బాల్ ముగింపు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రిన్సిపల్ భాస్కర్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నవోదయ విద్యాలయాలు సర్వప్రగతి కేంద్రాలుగా అభివర్ణించారు. అనంతరం విద్యాలయ సిబ్బంది అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రిన్సిపల్ కాశయ్య, వైస్ ప్రిన్సిపల్ మల్లికార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

# అనకాపల్లికి వన్నెతెచ్చిన ఆకుల అప్పారావు



అకాపల్లి: కొణతాల అప్పారావు.... ఉరఫ్ ఆకుల అప్పారావు. పేదల మనిషిగా, వ్యాపారవేత్తగా గుర్తింపు పొందిన వ్యక్తి అనకాపల్లి గవరపాలెం ప్రాంతంలో అతి పేద కుటుంబంలో ఆయన జన్మించారు. ఎన్నో కష్టాలు నష్టాలు అనుభవించినా ఆత్మస్థైర్యాన్ని కోల్పోలేదు. కుటుంబాన్ని పోషించుకుంటూ అంచెలంచెలుగా ఎదిగారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వాన్ని అలవర్చుకున్నారు. ఆరుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, 60 మంది మనవరాళ్ళు, మనుమలు, మునిమనుమలుతో అతి పెద్ద కుటుంబంగా అనకాపల్లిలో ఒక స్థానాన్ని పొందారు. తమలపాకుల వ్యాపారంతో ప్రారంభమైన ఆయన ప్రస్థానం 1957లో బస్ సర్వీసులు, సినిమా హాళ్ల నిర్మాణం వరకు సాగింది. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం మూడు జిల్లాల్లో ప్రజలకు సుమారు 30 బస్సులతో సత్యనారాయణ బస్ సర్వీస్ పేరిట రవాణా సౌకర్యాన్ని కల్పించారు. బస్ ఓనర్‌గా పేరు ప్రఖ్యాతులు గాంచారు. సుమారు 200 మంది ఆయన బస్ సర్వీస్‌లో పని చేసేవారు. ప్రయాణీకుల సౌకరార్థం ఏదో సమయానికి బస్సులను నడిపేమనేది ప్రధానం కాదు.. సరియైన సమయానికి ఖచ్చితంగా బస్సు సర్వీసును నడపడంలో సమయ పాలన పాటించి ప్రయాణీకుల మెప్పు పొందారు. అలాగే గవరపాలెం ప్రాంతంలో సత్యనారాయణ థియేటర్‌ను నిర్మించి ప్రజలకు వినోదార్థం మంచి సామాజిక స్పృహ కలిగిన సినిమాలను ప్రదర్శించేవారు. అనతికాలంలోనే పట్టణంలో ఉన్న సత్య థియేటర్‌ను కూడా కొనుగోలు చేసి ప్రజలకు వినోదాన్ని అందించడంలో కృతకృత్యులయ్యారు. ఆయన నిర్మించిన సత్యనారాయణ థియేటర్‌లో సినిమాలు చూసేందుకు పల్లెలే కాదు పట్టణ ప్రాంత ప్రజలు కూడా తండోపతండాలుగా వచ్చే వారంటే ఆ సినిమా హాలులో ప్రదర్శకులకు కల్పించిన సౌకర్యాలే గొప్పవిగా చెప్పుకోవచ్చు. అప్పట్లో కొత్త సినిమా విడుదల అయిందంటే కేవలం సత్యనారాయణ థియేటర్‌కే వస్తుందని ప్రచారం జరిగేది. ప్రేక్షకుల ఆదరాభిమానాలు ఇంతగా చూరగొన్న ఆయన ప్రస్తుతం వినోదాన్ని మరింతగా అందించేందుకు ఆధునిక సౌండ్ సిస్టమ్, లైటింగ్, స్క్రిన్‌లతో సత్యనారాయణ స్క్రీన్-2 అనే మరో థియేటర్‌ను నిర్మించి మొత్తంగా 3 థియేటర్లను నిర్వహిస్తున్నారు.

ఇక, రాజకీయాల ప్రస్తావనకు వస్తే ఈయన కాంగ్రెస్‌వాది అనే ముద్ర ఉండేది. ఎస్‌ఆర్‌ఏఎస్ అప్పలనాయుడు పార్లమెంటు సభ్యునిగా మూడు సార్లు గెలవడంలో అప్పారావు కీలకపాత్ర వహించారు. అలాగే ఎంపీగా కొణతాల రామకృష్ణ గెలుపులో కూడా అప్పారావు కీలక పాత్ర పోషించారనడంలో సందేహం లేదు. మునిసిపల్ చైర్మన్ మళ్ల సాంబశివరావు, కొణతాల జగన్ గెలుపులో కూడా ఆయన హస్తం ఉందని వేరే చెప్పనక్కరలేదు. అలాగే ఎస్‌ఆర్‌ఏఎస్ అప్పలనాయుడు అనకాపల్లి వస్తే అప్పారావు ఇంట్లోనే ఆతిథ్యం తీసుకునేవారు. రాజకీయాలలో ఉండి పోటీ చేసిన అనేకమంది అభ్యర్థులను ఆయన ఆదరించేవాడు.

రాజకీయాలకు దీటుగా సేవా కార్యక్రమాలను కూడా చేసేవారు. అనేక సంస్థలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తగిన ప్రోత్సాహాన్ని కల్పిస్తూ భూరి విరాళాలు కూడా ఇచ్చేవారు. ప్రతీ సంవత్సరం కార్తీక మాసంలో మొదటి సోమవారం వారి తల్లిగారైన కొణతాల బాపనమ్మ పేరు మీద సుమారు 5 వేల మందికి తక్కువ కాకుండా పేదప్రజలకు అన్న దాన కార్యక్రమాన్ని గత 40 ఏళ్లుగా నిర్వహిస్తూ వస్తున్నారు. పట్టణంలో ఉన్న పెద్ద కుటుంబాలలో అప్పారావు కుటుంబం ఒకటి కావడం విశిష్టం. ఇక కుటుంబ నేపథ్యానికి వస్తే మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కుమారుడు రత్నాకర్‌కు అప్పారావు కుమారుడైన కాశీ కుమార్తె అచ్యుతనిచ్చి వివాహం చేశారు. అప్పారావు కుమారుడైన రామలింగస్వామి కుమార్తె సంధ్యను రిటైర్డ్ హైకోర్టు జడ్జి వేగి సూరి అప్పారావు కుమారుడైన మహాలక్ష్మి నాయుడుకిచ్చి వివాహం గావించారు. అంతే కాకుండా ప్రతీ సంబంధం ప్రముఖులతోనే అందుకున్నారు. ఎన్నడూ ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొనకుండా పరోక్షంగానే తన పాత్ర పోషిస్తూ ఉత్తరాంధ్ర జిల్లాలో ప్రముఖ వ్యక్తిగా, వ్యాపారవేత్తగా, పెద్దమనిషిగా, అందరి (మంచి) మనిషిగా వ్యవహరించారు. ఆయన అకాలమరణం స్థానికులను దుఃఖసాగరంలో ముంచివేసింది. ఆయన లేని లోటు తీరనిది.


అశ్రునయనాంజలి

కృషితో నాస్తి దుర్భిక్షం.. అనే పదాన్ని పూర్తిగా నిర్వచించి కుటుంబానికి ప్రేమ, ఆప్యాయతలు పంచి, ట్రాన్స్‌పోర్ట్ పరంగా అందరికీ విశిష్ట సేవలందించి, మహోన్నత వ్యక్తిగా కీర్తి ప్రతిష్టలు పొందారు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సదా భగవంతుని ప్రార్థిస్తూ.. మీ భార్య.. అచ్చియ్యమ్మ



స్వర్గీయ కొణతాల (ఆకుల) అప్పారావు గారు
ప్రముఖ వ్యాపారవేత్త, సినీ ప్రొడ్యూసర్, ఎగ్జిబిటర్, డిస్ట్రిబ్యూటర్, అనకాపల్లి

పెద్దకర్మ: తేది 30-8-2017న బుధవారం గవరపాలెం రైస్ సంఘం వీధిలో గల మా స్వగృహమునందు జరుగును

1. కొణతాల తాత అప్పారావు

కొణతాల లక్ష్మి
కొణతాల కిరణ్ అప్పారావు - ఎం.ఎస్.యు.ఎస్.ఎ.,
కొణతాల అలేఖ్య - బిటెక్ (యుఎస్ఎ)
కొణతాల లక్ష్మణ్ - యుఎస్ఎ
కొణతాల హేమంత్ - బిటెక్
కొణతాల లితూస - బిటెక్
ఏలస్వరపు తిలోత్తమ - ఎంబిఎ (యుఎస్ఎ)
ఏలస్వరపు పట్టాభి - ఎంబిఎ (యుఎస్ఎ)
ఏలస్వరపు కార్తీక - యుఎస్ఎ
కొయిలాడ నాగచంద్రిక - బిటెక్ (దుబాయ్)
కొయిలాడ గణేష్ - బిటెక్ (దుబాయ్)
కొయిలాడ ఆద్యన్ - దుబాయ్
డా. కాళ్ల హేమ శిరీష - (బిడిఎస్)
డా. కాళ్ల తిరుమల రాజాజీ - (ఎండిఎస్)
బుద్ద హిమ అచ్యుత రమణి - బిటెక్ (యుఎస్ఎ)
బుద్ద పురోగమని - ఎంఎస్ (యుఎస్ఎ)
బుద్ద అమూల్య - యుఎస్ఎ
బుద్ద ఆర్య - యుఎస్ఎ

2. కొణతాల కాశీ విశ్వనాధం

కొణతాల సుశీల దేవి
కొణతాల అవినాష్ - ఆటోమొబైల్ (మలేషియా)
కొణతాల అనూష - ఎంఎస్‌సి బయోటెక్
కొణతాల కార్తికేయి విశ్వనాథ్
పెంటకోట పావని విశాలాక్షి - బిఎస్సీ కంప్యూటర్స్ (యుఎస్ఎ)
పెంటకోట హరి రమణమూర్తి - ఎంఎస్ గ్లోబల్ ఐటీ డైరెక్టర్ (యుఎస్ఎ)
పెంటకోట ఉమాసాహితి - (యుఎస్ఎ)
పెంటకోట లక్ష్మి మహిత - (యుఎస్ఎ)
దాడి అచ్యుత - బిటెక్
దాడి రత్నాకర్ - ఎంసిఎ (డైట్ కరస్పాండెంట్)
దాడి వీరేంద్ర
దాడి ఆముక్త

3. కొణతాల రామకృష్ణ (లేటు)

కొణతాల తులసి దేవి
కొణతాల జగదీష్
కొణతాల ఇందిర
కొణతాల హరిహరన్
కొణతాల తరుణి విశాలాక్షి
కొణతాల అరుణ రంజిత్ కుమార్ - ఎంబిఎ
కొణతాల దేవి కృష్ణవేణి (రేవతి) - బిఈడి
కొణతాల సాహితి దేవి
కొణతాల డినంత వినాయక్
కొణతాల రాజేంద్రప్రసాద్ - బిటెక్
కొణతాల కోమలి - ఎంటెక్
కొణతాల ఆక్రిత్ కార్తికేయ
కొణతాల మోహిత్

4. కొణతాల రామలింగ స్వామి

కొణతాల పద్మావతి
కొణతాల రవీంద్ర కిరీటి - ఎంఎస్ (యుఎస్ఎ)
డా. కొణతాల సౌజన్య - ఎండి (యుఎస్ఎ)
కొణతాల అయాన్ష్ - యుఎస్ఎ)
కొణతాల కృష్ణచైతన్య - ఎంఆర్క్ (ఆస్ట్రేలియా)
వేగి శ్రీ సంధ్య - బిటెక్ (జర్మనీ)
డా. వేగి మహాలక్ష్మినాయుడు పిహెచ్‌డి (జర్మనీ)
వేగి సూర్య భార్గవి - జర్మనీ
వేగి వంశీ కృష్ణ - జర్మనీ

5. కొణతాల ధన సత్యనారాయణ

కొణతాల ధనలక్ష్మి
కొణతాల సుధితి

6. కొణతాల గోవింద రాజులు

కొణతాల మాధవి
కొణతాల లోకేష్ (నిఖిల్) - బిటెక్

మళ్ల అంబిక - ఎంఎస్ (యుఎస్ఎ)
మళ్ల ఉపేంద్ర - ఎంఎస్ (యుఎస్ఎ)

7. బుద్ద పార్వతమ్మ

బుద్ద పార్థసారధి (లేటు)
బుద్ద శేషాద్రి - ఎంసిఎ
బుద్ద దేవకి - బి.కాం.,
బుద్ద భార్గవి హైమ
బుద్ద దాక్షాయిని
బుద్ద భాను అప్పారావు - బిఎ.,
బుద్ద కీర్తి
బుద్ద రామ రిషిక్
బుద్ద పార్థసారధి
బుద్ద కిషోర్ - ఎంబిఎ
బుద్ద చాందిని - బిఎస్‌సి
బుద్ద ఇషాన్
బుద్ద చార్వి

8. పాలమరశెట్టి భాగ్యలక్ష్మి

డా. పాలమరశెట్టి నాగేశ్వరరావు - రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్, జీవీఎంసీ
పాలమరశెట్టి వికాష్
పాలమరశెట్టి లలిత
డా. పెంటకోట కాత్యాయిని - బిడిఎస్
పెంటకోట రమేష్ - ఎంహెచ్ఎం
పెంటకోట కమిలిక
పెంటకోట క్రిషిక
మళ్ల దివ్య - బిటెక్., (యుఎస్ఎ)
మళ్ల ప్రవీణ్ - ఎంఎస్ (యుఎస్ఎ)
మళ్ల కుషీ - యుఎస్ఎ
మళ్ల ఆరవ్ - యుఎస్ఎ
డా. కొయిలాడ అనూష - బిడిఎస్.,
కొయిలాడ ప్రవీణ్ - ఎంఎస్.,
కొయిలాడ శ్రీ సిరి
కొయిలాడ శ్రీదరి


VIJAYABHANU - Vijayawada
Editor : Bete Sai Trilok, Printed and Published by Bete Chandra Sekhar on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published from D.No:58-3-15/1A, Atchamma Street, Patamata, Vijayawada-520 010, A.P. and Printed at VIJAYABHANU PRESS, D.No.9-3-17, Pithapuram Colony, Visakhapatnam -530 003, RNI No.APTEL/2008/24468, ★ e-mail: vijayabhanudaily@gmail.com